www.nagaranijam.com
PRGI/RNI NO : APTEL/2013/54450

# నగరనిజం

నగరనిజం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు విలేకరులు కావలెను ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది నెంబర్ ఫోన్‌కి చేయగలరు : ☎8247467562
Email Id : nagaranijam@gmail.com
Website : www.nagaranijam.com


www.nagaranijam.com
అక్షరనిజం నగరనిజం
తెలుగు దిన పత్రిక

NN TV TELANGANA నగర నిజం

| సంపుటి : 14 | సంచిక : 18 | ఉమ్మడి రంగారెడ్డి | సంపాదకులు : ఏలె. పురుషోత్తం | 11,శనివారం,ఏప్రిల్ 2026 | పేజీలు : 4+ | ₹ 3 |
|---|---|---|---|---|---|---|
| Volume : 14 | Issue : 18 | Rangareddy | Editor : Yela Purushotham | 11,Saturday,April,2026 | Pages : 4+ | Price : 3/- |

Published From Rangareddy, Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad

# ప్రజా సమస్యల పరిష్కారానికి సమన్వయంతో కృషి: వి. జగదీశ్వర్ గౌడ్





కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 10 (నగర నిజం ప్రతినిధి): శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, స్థానిక వర్గాలతో సమన్వయంతో పనిచేస్తున్నట్లు రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, నియోజకవర్గ బాధ్యులు వి జగదీశ్వర్ గౌడ్ తెలిపారు.గతంలో మహానగర పాలక సంస్థలో కార్పొరేటర్‌గా సేవలందించిన అనుభవంతో, ప్రజలకు సేవ చేయడం తన బాధ్యతతో పాటు గౌరవంగా భావిస్తున్నానని ఆయన పేర్కొన్నారు. ప్రజల సమస్యలు వినడం, వాటిని పరిష్కరించడం తన ప్రధాన కర్తవ్యమని స్పష్టం చేశారు.ప్రాంత ప్రజలతో నిరంతరం సన్నిహితంగా ఉండి, వారి రోజువారీ సమస్యలను అర్థం చేసుకుంటున్నానని తెలిపారు. ముఖ్యంగా పారిశుద్ధ్యం, మురుగు నీటి కాలువలు, తాగునీరు, వీధి దీపాలు, రహదారుల సంరక్షణ వంటి మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు వెల్లడించారు.ప్రజా ఫిర్యాదుల పరిష్కారంలో తాను అనుసరిస్తున్న విధానాన్ని వివరించారు: ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలను శ్రద్ధగా విని నమోదు చేయడం, సమస్యల ప్రాధాన్యతను బట్టి వర్గీకరించడం, సంబంధిత అధికారులకు స్పష్టంగా తెలియజేయడం వంటి చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు.అదేవిధంగా సమస్యల పరిష్కారంలో సమన్వయం కీలకమని పేర్కొంటూ, మహానగర పాలక సంస్థ అధికారులు మరియు ఇతర విభాగాలతో నిరంతరం సంప్రదింపులు కొనసాగిస్తున్నానని తెలిపారు. సమస్యలను సానుకూల దృక్పథంతో పరిష్కరించేందుకు కృషి చేస్తూ, వాటి పరిష్కారం వరకు నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తానని అన్నారు.అందరూ కలిసి పనిచేసినప్పుడే అభివృద్ధి కార్యక్రమాలు సమర్థవంతంగా అమలు అవుతాయని, ప్రజలకు మెరుగైన సేవలు అందించవచ్చని జగదీశ్వర్ గౌడ్ పేర్కొన్నారు.

## నగరనిజం

## జిల్లా అనుబంధం

### తెలంగాణ రాష్ట్ర ఉపసర్పంచ్ ల ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షులు గా నియమితులైన అవిశిపేట ఆంజనేయులు గౌడ్



మొయినాబాద్, 10 ఏప్రిల్ (నగర నిజం): తెలంగాణ రాష్ట్ర ఉపసర్పంచ్ ల ఫోరమ్ అధ్యక్షులు గా చిన్నమంగళారం ఉప సర్పంచ్ అవిశిపేట ఆంజనేయులు గౌడ్ గారు నియమితులయ్యారు తెలంగాణ రాష్ట్ర ఉపసర్పంచ్ ల ఫోరమ్ వ్యవస్థపాక అధ్యక్షులు అల్లం శ్రీనివాస్ రెడ్డి గారు నియామక పత్రాన్ని అందించారు ఈ సందర్భంగా అల్లం శ్రీనివాస్ రెడ్డి గారు మాట్లాడుతూ ఆంజనేయులు గౌడ్ గారు గత 10 సంవత్సరాలు గా ప్రజలకు ఎంతో సేవ చేస్తున్నారని రాష్ట్ర ప్రజలకు ఇలాంటి ప్రజా సేవకులు అవసరమని కొనియాడారు ఆంజనేయులు గౌడ్ గారు ఈ పదవికి న్యాయం చేస్తారనే పూర్తి నమ్మకం ఉందని తెలిపారు నూతన రాష్ట్ర అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ గారు మాట్లాడుతూ తన పైన నమ్మకం తో ఇచ్చిన ఈ పదవికి న్యాయం చేస్తానని రాష్ట్రం లో ఉన్న అందరూ ఉపసర్పంచ్ లకు అండగా ఉంటామని తెలిపారు ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ బాలమణి రాములు,వార్డు మెంబర్లు రమేష్, నిర్మల మహిపాల్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు వెంకట్ రెడ్డి,బిక్షపతి గౌడ్,వెంకటేష్ గౌడ్,శివశంకర్ గ్రామ యువకులు సురేష్,వెంకటేష్,ప్రసాద్,కిరణ్,అనిల్,పవన్ తదితరులు పాల్గొన్నారు

## బాధితులకు సీఎంఆర్ చెక్కులు అందజేసిన

### పానుగల్ మండలం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు



వనపర్తి జిల్లా నగర నిజం ఏప్రిల్ 10 ప్రతినిధి ఎర్రమన్న బాలరాజు) పానుగల్ మండలం బుసిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన వివిధ అనారోగ్య కారణాలతో బాధపడుతూ నిరుపేదరికంలో ఉండి వైద్య ఖర్చులకు బాధపడుతున్న వారికి అండగా నిలిచి..మంత్రి జూపల్లి కృష్ణారావు సహకారంతో బుసిరెడ్డిపల్లి లో సీఎం సహాయ నిధి చెక్కులను మంజూరు చేయించిన పాన్ గల్ మండలం మాజీ ఎంపీపీ వెంకటేష్ నాయుడు బాధితులకు చెక్కులు అందజేసిన ఈ సందర్భంగా మాట్లాడుతూ అత్యవసర పరిస్థితుల్లో వైద్య ఖర్చులకు ప్రజాపాలన ప్రభుత్వం లో నిరుపేద కుటుంబాలకు సీఎం సహాయ నిధి ఎంతో ఉపయోగ పడుతుందన్నారు శుక్రవారం నాడు సీఎం సహాయ నిధి లబ్ధి దారులకు చెక్కులను అందిస్తున్న సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వాల్మీకి నాయుడు మరియు ఉస్మాన్ ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను మంజూరు చేయించిన మంత్రీ జూపల్లి కృష్ణారావు కీ మరియు మాజీ ఎంపీపీ వెంకటేష్ నాయుడు కీ లబ్ది దారులు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారని జూపల్లి యువసేన నాయకులు కొమారి రాజవర్ధన్ నాయుడు తెలియజేశారు అదేవిధంగా ఈ కార్యక్రమంలో కొమారి బాలీశ్వర్,ట్రాక్టర్ సత్యం,రాజు,రంగన భాయి దేవేంద్రం,శివ కుమార్ నాయుడు,పొలమోని కురుమయ్య, ఇగురమోని నర్సింహ,శివ శంకర్,గొడుగు ఉషాన్ తది తరులు పాల్గొన్నారు

## ప్రభుత్వం నిర్ణయించిన విద్యార్థులకు మెనూ ప్రకారం న్యానతమైన భోజనం అందించాలని అన్ని సదుపాయాలు కల్పించాలని

### జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశం



వనపర్తి జిల్లా: నగర నిజం ఏప్రిల్ 10 ప్రతినిధి ఎర్రమన్న బాలరాజు) వనపర్తి జిల్లాలో శుక్రవారం నాడు జిల్లా కలెక్టర్ గవర్నమెంట్ పాలిటెక్నిక్ కళాశాల వెనుక భాగంలో ఉన్న ప్రభుత్వ బీసీ కళాశాల విద్యార్థుల సంక్షేమ హాస్టల్ ను సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థుల గదులు, వంటశాల (కిచెన్), స్టాక్ రూమ్‌ను పరిశీలించి హాస్టల్‌లో అందిస్తున్న అన్ని సదుపాయాలను తనిఖీ చేశారు.ఎల్పీజీ గ్యాస్ సరఫరాలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని విచారించిన కలెక్టర్, సమస్యలు ఉంటే వెంటనే తహసీల్దార్ దృష్టికి తీసుకురావాలని, అవి త్వరితగతిన పరిష్కరించబడతాయని సూచించారు. కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు ప్రభుత్వ నిర్ణయించిన మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారం అందించాలన్నారు. మెనూను ఖచ్చితంగా అమలు చేయడంతో పాటు విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని సదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. అలాగే హాస్టల్‌కు నాణ్యమైన బియ్యం సరఫరా జరుగుతోందా అని అడగగా, అధికారులు నాణ్యమైన బియ్యం అందుతోందని తెలిపారు.కలెక్టర్ విద్యార్థులతో నేరుగా మాట్లాడి హాస్టల్ సదుపాయాలపై వారి అభిప్రాయాలను తెలుసుకోగా, విద్యార్థులు అన్ని సౌకర్యాలు బాగున్నాయని తెలిపారు.

### డబల్ బెడ్ రూమ్ ఇళ్ల కాలనీలో సదుపాయాలు కల్పించాలి




కలెక్టర్ రాజపేట గ్రామ శివారులోని డబల్ బెడ్‌రూమ్ ఇళ్ల కాలనిని సందర్శించారు. అక్కడ స్థానికులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ప్రధాన రహదారికి కలిసే కనెక్టివిటీ రోడ్ విషయం సహా, డ్రైనేజీ సమస్యలు ఉన్నాయని స్థానికులు తెలియజేయగా, వీటిని త్వరలోనే పరిష్కరిస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు.జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి ముజాహిద్, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, తహసిల్దార్ రమేష్ రెడ్డి ఇతర అధికారులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## పుల్గర్ చర్లలో మండుటెండలో పారిశుద్ధ కార్మికుల కష్టాలు బహిర్గతం





వనపర్తి జిల్లా :నగర నిజం 10 ఏప్రిల్ (వీపనగండ్ల మండలం :పుల్గర్ చర్ల గ్రామంలో పారిశుద్ధ కార్మికుల దుస్థితి మరోసారి వెలుగులోకి వచ్చింది. మండుతున్న ఎండలో మధ్యాహ్నం ఒంటిగంట సమయంలో గ్రామంలోని సైడ్ డ్రైనేజ్ కాలువలను శుభ్రపరుస్తూ ఇద్దరు పారిశుద్ధ కార్మికులు కష్టపడుతున్న దృశ్యం స్థానికులను కలచివేసింది.గ్రామంలో మొత్తం ఐదుగురు పారిశుద్ధ కార్మికులు ఉన్నప్పటికీ ప్రస్తుతం కేవలం ఇద్దరు మాత్రమే విధుల్లో పనిచేస్తున్నట్లు సమాచారం. ఆ ఇద్దరే గ్రామంలోని రహదారులు, కాలువలు శు భ్రపరిచే పనులను నిర్వహిస్తున్నారని తెలిసింది. మిగతా సిబ్బంది ఇతర విధుల్లో ఉండటంతో పరిశుభ్రత పనులు పూర్తిగా ఇద్దరిపై ఆధారపడుతున్నాయి.ఈ విషయంపై కార్మికులను ప్రశ్నించగా గ్రామ అవసరాలను దృష్టిలో ఉంచుకొని మరికొంత మంది బహుళ విధుల కార్మికులను నియమిస్తే పనులు సులభంగా నిర్వహించవచ్చని తెలిపారు. ప్రస్తుతం ఉన్న సిబ్బందితోనే పనులను సమయానికి పూర్తి చేయడానికి తీవ్రంగా శ్రమిస్తున్నామని వారు పేర్కొన్నారు.ఇక గ్రామస్థులు కూడా ఇదే అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో చెత్త సేకరణ, రోడ్ల పరిశుభ్రత పనులను కేవలం ఇద్దరే నిర్వహిస్తున్నారని, మిగతా వారు నీటి సరఫరా, ట్రాక్టర్ నడిపే పనుల్లో ఉన్నారని తెలిపారు. గ్రామ పరిశుభ్రత నిర్వహణలో ఇబ్బందులు తలెత్తుతున్న నేపథ్యంలో అవసరాలకు అనుగుణంగా సిబ్బంది పెంపుపై సంబంధిత అధికారులు దృష్టి సారించాలని గ్రామస్థులు కోరుతున్నారు.ఐ






# రూ.6 కోట్లతో స్మశాన వాటిక అభివృద్ధి పనులు నవజీవన్ రెడ్డి పరిశీలన





ఎల్బీనగర్, ఏప్రిల్ 10 (నగర నిజం) హయత్ నగర్ డివిజన్ పరిధిలోని బంజారా కాలనీలో ఉన్న హిందూ స్మశాన వాటికలో జరుగుతున్న అభివృద్ధి పనులను తాజా మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి పరిశీలించారు. సుమారు రూ.6 కోట్ల వ్యయంతో చేపడుతున్న ఈ పనుల పురోగతి, నాణ్యతపై ఆయన సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పనులు మరింత వేగవంతంగా మరియు నాణ్యంగా పూర్తి చేయాలని సూచించారు. ప్రజలకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు సమకూరేలా అభివృద్ధి పనులు చేపట్టాలని పేర్కొన్నారు. స్మశాన వాటికలో అంతర్గత రహదారులు, విద్యుత్ దీపాలు, తాగునీటి సదుపాయం, పారిశుద్ధ్య వసతులు, శుభ్రత నిర్వహణ వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సౌకర్యాలను వినియోగించుకునేలా సమగ్ర అభివృద్ధి జరగాలని తెలిపారు. అలాగే స్థానిక ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుంటూ, వారి అవసరాలకు అనుగుణంగా పనులు చేపట్టడం ముఖ్యమని చెప్పారు. అభివృద్ధి పనులు నిర్దేశిత గడువులోపు పూర్తి అయ్యేలా సంబంధిత అధికారులు కృషి చేయాలని సూచించారు.

# దోమల సమస్యపై కఠిన చర్యలు ఎల్బీనగర్‌లో ఫాగింగ్ యంత్రాల ప్రారంభం



ఎల్బీనగర్, ఏప్రిల్ 10 (నగర నిజం): ఎల్బీనగర్ మున్సిపల్ కార్యాలయంలో నూతన ఫాగింగ్ యంత్రాలను ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నియోజకవర్గంలో దోమల సమస్య రోజురోజుకు తీవ్రతరం అవుతోందని, ప్రజలు అనేక ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ పరిస్థితిని ఎదుర్కొనేందుకు "దోమలపై యుద్ధం" కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు పేర్కొన్నారు. తన పిలుపు మేరకు అభిమానులు స్వంత నిధులతో ఫాగింగ్ యంత్రాలు కొనుగోలు చేసి, పలు కాలనీల్లో సాయంత్రం వేళల్లో ఫాగింగ్ నిర్వహిస్తున్నారని వివరించారు. గతంలో చెరువుల్లో గుఱ్ఱపుడెక్క ఆకులు తొలగించడం, గంబూజియా చేపలను వదిలి దోమల లార్వాను అరికట్టడం, డ్రోన్ సాంకేతికతతో మందులు పిచికారీ చేయడం వంటి చర్యలు తీసుకున్నట్లు గుర్తు చేశారు. ఈ చర్యలు మంచి ఫలితాలు ఇచ్చాయని తెలిపారు. ప్రస్తుతం ప్రభుత్వం ఈ సమస్యపై సరైన దృష్టి పెట్టడం లేదని విమర్శించారు. చెరువుల నిర్వహణలో నిర్లక్ష్యం కారణంగా దోమలు విపరీతంగా పెరిగాయని, ప్రజలు మలేరియా, డెంగీ వంటి వ్యాధుల భయంతో జీవిస్తున్నారని అన్నారు. తన పోరాట ఫలితంగా ప్రతి డివిజన్‌కు ఫాగింగ్ యంత్రం కేటాయించబడినట్లు తెలిపారు. ప్రజల ఆరోగ్యం కోసం ఇలాంటి కార్యక్రమాలు కొనసాగిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్, డిప్యూటీ కమిషనర్లు, ఎంటమాలజీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మా జ్యోతిరావు పూలే జయంతోత్సవాలకు రాష్ట్ర కో-కన్వీనర్‌గా మిద్దెల మల్లేశం గౌడ్ నియామకం



ఎల్బీనగర్, ఏప్రిల్ 10 (నగర నిజం): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించనున్న మహాత్మా జ్యోతిరావు పూలే జయంతోత్సవాల రాష్ట్ర కమిటీ కో-కన్వీనర్‌గా చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి గ్రామానికి చెందిన మిద్దెల మల్లేశం గౌడ్ నియమితులయ్యారు. శుక్రవారం విడుదల చేసిన అధికారిక మెమో ప్రకారం, 2026 సంవత్సరానికి రాష్ట్ర స్థాయిలో పూలే జయంతి వేడుకలను సమర్థవంతంగా నిర్వహించేందుకు ఈ నియామకం చేపట్టినట్లు వెల్లడించారు. సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్న మల్లేశం గౌడ్‌కు ఈ బాధ్యత దక్కడం పట్ల ఆయన ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, బీసీల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిరావు పూలే జయంతిని ఈ నెల 11న ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రజల సహకారం అవసరమని పిలుపునిచ్చారు. మల్లేశం గౌడ్ నియామకంపై స్థానిక ప్రజలు, నాయకులు, అభిమానులు సంతోషం వ్యక్తం చేస్తూ ఆయనకు అభినందనలు తెలిపారు.

# ఘనంగా హరి నాయుడు జన్మదిన వేడుకలు

**వేడుకల్లో పాల్గొన్న సాయి రక్షా కన్స్ట్రక్షన్స్ ఎండి అన్నపు ప్రభు ముదిరాజ్**

**హరి నాయుడుకు శాలువా కప్పి ఘనంగా సన్మానించిన అన్నపు ప్రభు ముదిరాజ్**



రాజేంద్రనగర్, ఏప్రిల్ 10(నగరనిజం ప్రతినిధి):గ్రేటర్ హైదరాబాద్ కార్పొరేషన్ శంషాబాద్ సర్కిల్ కు చెందిన హరినాయుడు జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. శుక్రవారం నాడు శంషాబాద్ లోని సాయి రక్షా కన్స్ట్రక్షన్స్ కార్యాలయంలో నిర్వహించిన హరి నాయుడు జన్మదిన వేడుకల్లో ఆ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ అన్నపు ప్రభు ముదిరాజ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సాయి రక్షా హరి నాయుడు చేత సాయి రక్షా కన్స్ట్రక్షన్స్ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ అన్నెపు ప్రభు ముదిరాజ్ కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందించి ఘనంగా సన్మానించారు.దేవుడి ఆశీస్సులతో హరినాయుడు నిండు నూరేళ్లు చల్లగా వర్ధిల్లాలని అన్నెపు ప్రభు ముదిరాజ్ ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ చారి,కావాలి రాము,రాపోలు వినోద్,లడ్డు తదితరులు పాల్గొన్నారు.



# -జనసేన కార్యకర్తల సమన్వయ సమావేశం- కార్యకర్తలకు దిశానిర్దేశం

**జనసేన నాయకులు సోడిశెట్టి శివ నాగేశ్వర్ రావు**




ఎల్బీనగర్, ఏప్రిల్ 10 (నగర నిజం): ఎల్బీనగర్ నియోజకవర్గం లెక్చరర్స్ కాలనీ డివిజన్ హయత్ నగర్ లో జనసేన కార్యకర్తల సమన్వయ సమావేశం సోడిశెట్టి శివ నాగేశ్వర్ రావు ఆధ్వర్యంలో ఉత్సాహంగా నిర్వహించారు. మల్కాజ్గిరి కార్పొరేషన్ కోఆర్డినేటర్ మచ్చ సుధాకర్ ముఖ్య అతిథిగా హాజరై కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. సమావేశంలో పలువురు నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు పాల్గొన్నారు. నాగోల్ సురేందర్ ఆధ్వర్యంలో 23 మంది, బాలాజీ నాయక్ ఆధ్వర్యంలో 10 మంది జనసైనికులు జనసేన పార్టీ కండువా కప్పుకుని పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా భర్తను కోల్పోయిన సుమతమ్మకు రూ.50 వేల ఆర్థిక సహాయాన్ని సోడిశెట్టి శివ నాగేశ్వరరావు అందజేసి మానవత్వాన్ని చాటారు. భారీ ఎత్తున కార్యకర్తలు పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేశారు. భవిష్యత్తులో ఎల్బీనగర్ నియోజకవర్గంలో జనసేన పార్టీని మరింత విస్తరించేందుకు ఈ సమావేశం కొత్త ఉత్సాహాన్ని నింపిందని నాయకులు పేర్కొన్నారు.




# గొల్లపల్లి- చిర్కపల్లి రిజర్వాయర్ ప్రజలకు మేలు చేసేందుకు ప్రజాపాలన ప్రభుత్వం కట్టుబడి ఉంది

**బిఆర్ఎస్ పార్టీ చేస్తున్నటువంటి డ్రామాలు ఎవరు నమ్మే పరిస్థితిలో లేరు**

**ఇప్పటికైనా రైతాంగానికి అభివృద్ధికి సహకరించండి**

**ప్రజలకు అంతిమంగా మేలు చేసేది కాంగ్రెస్ పార్టీకే సాధ్యం**

**విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్**

**కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కోళ్ల వెంకటేష్**




వనపర్తి జిల్లా: నగర నిజం ఏప్రిల్ 10 (ప్రతినిధి ఎర్రమన్ను బాలరాజు) వనపర్తి లోని డిసిసి జిల్లా కార్యాలయంలోని శుక్రవారం నాడు విలేకరుల సమావేశంలో రైతాంగాన్ని , ప్రజలను బిఆర్ఎస్ పార్టీ అసత్య ప్రచారాలతో తప్పుదోవ పట్టిస్తుందని మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ మండిపడ్డారు. గతంలో బిఆర్ఎస్ నాయకులు కల్లబొల్లి మాటలు చెప్పి, తెలంగాణ సంపద అంత దోచుకుని ఫామ్ హౌస్ కట్టుకున్న నీచ సంస్కృతిని బిఆర్ఎస్ తీసుకొచ్చిందని విమర్శించారు. మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు తిరుపతయ్యలు పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్, తిరుపతయ్య లు మాట్లాడుతూ... ఏదుల రిజర్వాయర్ నుంచి ఒక్క నీటి చుక్క కూడా వనపర్తి నియోజకవర్గం రైతాంగానికి రాదని తెలిసి కూడా ప్రతిపాదించి , రిజర్వాయర్ నిర్మిస్తే వచ్చే లాభాల కోసం ప్రాకులాడారు గానీ, ఏనాడైనా రైతాంగం కోసం ఒరగబెట్టింది ఏంటో తెలియజేయాలని డిమాండ్ చేశారు. నిన్న జరిగిన గొల్లపల్లి -చీర్కపల్లి రిజర్వాయర్ వద్ద బిఆర్ఎస్ నాయకుల అనుచరులు, వారు పురమాయించిన కొందరు లాపేక్ష కోసం దీక్ష చేపట్టింది ప్రజలందరూ గమనిస్తున్నారని ఘాటుగా విమర్శించారు. బిఆర్ఎస్ పార్టీ హాయంలో జరగని రిజర్వాయర్ నిర్మాణం కాంగ్రెస్ ప్రభుత్వ చేస్తుంటే కళ్ళు మండి అసత్య ప్రచారాలకు తీరలేపేరని మండిపడ్డారు.బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో స్థానిక ఎమ్మెల్యే మేఘా రెడ్డి చేసిన కాంట్రాక్టు పనులకు.. తక్కువ సమయంలో పనులను త్వరగతిన పూర్తి చేశారని ప్రశంసించింది ఆనాటి వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి హరీష్ రావు కాదని ప్రశ్నించారు. అప్పుడు నచ్చిన మేఘారెడ్డి పై నిరాధారణమైన మాటలు బిఆర్ఎస్ నాయకులు మానుకోవాలి డిమాండ్ చేశారు. దీక్షను విరమింప చేసేందుకు వచ్చిన హరీష్ రావు, మాజీ మంత్రి నిరంజన్ రెడ్డిలు బహిరంగ సభలో గొల్లపల్లి- చీర్కపల్లి రిజర్వాయర్ ప్రస్తావన ఎంత మాత్రం మాట్లాడారో ప్రజానికమందరు గమనించారని గుర్తు చేశారు. గొల్లపల్లి చీర్కపల్లి పరిధిలో ఉన్న 200 ఎకరాల భూమిని టిఆర్ఎస్ నాయకులు కబ్జా చేసిన విషయం గుట్టు రట్టైందని అందుకోసమే వారికి ప్రయోజనం లేకుండా పోతుందని రిజర్వాయర్ పేరుపై రాజకీయం చేస్తున్నారని అన్నారు. నష్టపోయిన రైతాంగానికి అందరికీ పరిహారం చెల్లించి వారి సంక్షేమం కోసం ప్రభుత్వం పని చేస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ నాటి నుంచి నేటి వరకు ఎన్నో ప్రాజెక్టు చేపట్టిన, ఎన్నో సంక్షేమం చేపట్టిన నైతికతతోనే పనిచేస్తుంది అన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కోళ్ల వెంకటేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు వాల్యానాయక్, మండల అధ్యక్షులు రవి కిరణ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎత్తం రవి, పలువురు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి సహకారంతో.. గౌతపూర్, గోపన్ పల్లిలో ముమ్మరంగా కొనసాగిన అభివృద్ధి పనులు

**గౌతపూర్ గ్రామ సర్పంచ్ జన్నే సృజన**




నగర నిజం తాండూర్ ప్రతినిధి ఏప్రిల్ 10:వికారాబాద్ జిల్లా తాండూర్ మండలం గౌతపూర్ గ్రామ పంచాయతీలో తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి సహకారాలతో అభివృద్ధి పనులు ముమ్మరంగా కొనసాగడం జరిగిందని గ్రామ సర్పంచ్ జన్నే సృజన తెలిపారు. ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా గోపన్ పల్లిలో రూ. 15లక్షలతో సిసి రోడ్లు, గౌతపూర్ లో పి. రాంరెడ్డి ప్రహరీ గోడ నుంచి మహబూబ్ అలీ ఇంటి వరకూ రూ. 10లక్షలతో సిసి రోడ్లు, హనుమాన్ దేవాలయం నుంచి నారాయణ ఇంటి వరకూ, నాగప్ప ఇంటి నుంచి శ్రీశైలం ఇంటి వరకు రూ. 15లక్షలతో సిసి రోడ్లు, శ్రీనివాస్ కాలనిలో రూ. 10లక్షలతో సిసి రోడ్లు, బసవేశ్వర్ నగర్ లో రూ. 10 లక్షలతో సిసి రోడ్లు, హరిజన వాడలో రూ. 8లక్షలతో సిసి రోడ్లు వేయడం జరిగిందని తెలిపారు. అదేవిదంగా, రూ. 10లక్షలతో అంగన్ వాడి భవనం,గోపన్ పల్లిలో నూతనన్గా బోరువేసి మోటార్ భీగించడం జరిగిందని చెప్పారు. గౌతపూర్ హరిజన వాడ కాలనీ గుడి వద్ద నూతన బోరు, రజాక్ ఇంటి సమీపంలో నూతన బోరు మోటార్, గోపన్ పల్లి లో ఎమ్మెల్యే సహకారాలతో పన్నెండు విద్యుత్ స్తంబాలు, వైర్లు వేసినట్లు వివరించారు.మరోవైపు.. గ్రామంలో లో.ఓల్టెజ్ సమస్య నివారణ కోసం రెండు నూతన ట్రాన్స్ ఫార్మర్స్ వేసినట్లు తెలిపారు. గ్రామంలోని ఎస్సీ కాలనిలో మురుగుకాలువ సమస్య నివారణకు నిధులు తీసుకురానున్నట్లు ఎమ్మెల్యే గ్రామ సభలో హామీ ఇచ్చినట్లు సర్పంచ్ చెప్పారు. గౌతపూర్, గోపన్ పల్లి లో మొత్తం రూ. 83లక్షలతో అభివృద్ధి పనులు ముమ్మరంగా కొనసాగినట్లు సర్పంచ్ స్పష్టం చేశారు.అదేవిదంగా.. గ్రామంలో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే సహాయ సహకారాలతో మరిన్ని నిధులను తీసుకురానున్నట్లు తెలిపారు. గ్రామ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ.. వారి సమస్యల పరిస్కారం కోసం అహర్నిశలు కృషి చేస్తానని అన్నారు.

# ఏప్రిల్ 11న జగదీశ్వర్ గౌడ్ పర్యటన



కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 10 (నగర నిజం ప్రతినిధి): టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి. జగదీశ్వర్ గౌడ్ ఏప్రిల్ 11న నియోజకవర్గ పరిధిలో పలు అభివృద్ధి, ప్రజా సంబంధ కార్యక్రమాల్లో పాల్గొననున్నట్లు కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. ఉదయం 9.00 గంటలకు మదీనాగూడ డివిజన్ పరిధిలోని కలం అంజి రెడ్డి విద్యాలయంలో విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించనున్నారు. అనంతరం 11.00 గంటలకు ఆర్టీసీ కాలనీలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అభివృద్ధి చేసిన పార్క్‌ను ప్రారంభించనున్నారు. తదుపరి 11.15 గంటలకు మదీనాగూడ గాంధీ విగ్రహం వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన డాక్టర్ క్లినిక్‌ను ప్రారంభిస్తారు. మధ్యాహ్నం 12.00 గంటలకు గోపనపల్లి హెచ్‌సీయూ బ్యాక్ గేట్ వద్ద శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి బయలుదేరి, బాపు ఘాట్‌లో తెలంగాణ యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించే కిషన్ న్యాయ సత్యాగ్రహ దీక్ష కార్యక్రమంలో పాల్గొంటారు. ఈ కార్యక్రమాలను విజయవంతం చేయడానికి శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్పొరేటర్లు, సీనియర్ నాయకులు, డివిజన్ మరియు బ్లాక్ అధ్యక్షులు, మహిళా కాంగ్రెస్, యువజన కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ, సేవాదళ్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనాలని కార్యాలయం పిలుపునిచ్చింది.

## అంబేద్కర్ విగ్రహావిష్కరణ, చలివేంద్రాల ప్రారంభం -

## - జగదీశ్వర్ గౌడ్-



కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 10 (నగర నిజం ప్రతినిధి): మియాపూర్ డివిజన్ మయూరి నగర్ బస్ డిపోలో ఏర్పాటు చేసిన డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి. జగదీశ్వర్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అంబేద్కర్ ఆశయాలు సమాజానికి మార్గదర్శకమని, ఆయన చూపిన సమానత్వం, న్యాయం మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని సూచించారు. అనంతరం వేసవి తీవ్రతను దృష్టిలో పెట్టుకుని ప్రజల దాహాన్ని తీర్చేందుకు ఆల్విన్ కాలనీ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు పట్వారీ శశిధర్ ఆధ్వర్యంలో ఎల్లమ్మబండ, పీజేఆర్ నగర్, ఆల్విన్ కాలనీ లాస్ట్ బస్ స్టాప్ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన చల్లని తాగునీటి కేంద్రాలు (చలివేంద్రాలు) ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ప్రజల సేవలో భాగంగా ఇటువంటి కార్యక్రమాలు కొనసాగిస్తామని నాయకులు తెలిపారు.



**కోరుట్ల పట్టణానికి విచ్చేసిన గౌరవ మంత్రివర్యులు శ్రీ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించిన జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు గడ్డం వెంకటేష్ గౌడ్**

# బి.ఎన్.రెడ్డి డివిజన్‌లో చలివేంద్రం ప్రారంభం




బి.ఎన్.రెడ్డి, ఏప్రిల్ 10, (నగర నిజం) :బి.ఎన్.రెడ్డి డివిజన్ పరిధిలోని ఎన్జీవోస్ కాలనీ బస్ స్టాప్ వద్ద మూడవ చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని గద్దె విజయ్ నేత ఆధ్వర్యంలో నిర్వహించారు. చలివేంద్రాన్ని వాటర్ బోర్డ్ డీజీఎం నాగరాజు చేతుల మీదుగా మజ్జిగతో ప్రారంభించారు. కార్యక్రమంలో వాటర్ బోర్డు ఏరియా మేనేజర్ భాను ప్రకాష్ రెడ్డి, సిఎస్ ఆర్ ముత్తూస్ గ్రూప్ మేనేజర్ లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాలనీ పెద్దలు వెంకటేశ్వరరావు, అజరత్ నాయుడు, జంగారెడ్డి, సత్యనారాయణ, బుగ్గయ్య, బి ట్టి ప్రసాద్, సాయిబాబా, ఉదయ్ రెడ్డి, ధనలక్ష్మి, ఆంజనేయులు, మురళీధర్, అశోక్, శివనేత, రామస్వామి, రాహుల్ కిషోర్ గౌడ్ తదితరులు హాజరయ్యారు. గద్దె విజయ్ నేత మాట్లాడుతూ బి.ఎన్.రెడ్డి డివిజన్‌లో గత 20 సంవత్సరాలుగా వివిధ ప్రాంతాల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు అవసరమైన సేవలను అందించడంలో ఎప్పుడూ ముందుండనున్నట్లు వెల్లడించారు.




# వలిగొండ మార్కెట్‌కు ప్రహరీ గోడ లేక రైతుల ప్రాణాలు పణంగావెంటనే నిర్మాణం చేయాలని సిపిఎం డిమాండ్

**ఏడాది గడిచినా గోడ నిర్మాణం లేదు -- అకాల వర్షాలతో మళ్లీ నష్టం ముప్పుం**

**గోడ లేక రైతుల ధాన్యం మళ్లీ కాల్వలో కలిసిపోకముందే ప్రభుత్వం మేల్కొనాలి" -- ఎండి జహంగీర్**






వలిగొండ ఏప్రిల్ 10( నగర నిజం)వలిగొండ వ్యవసాయ మార్కెట్‌లో గత సంవత్సరం కూల్చివేసిన ప్రహరీ గోడను ఇప్పటివరకు పునర్నిర్మించకపోవడం తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. రైతుల భద్రతను పక్కన పెట్టి అధికారులు, ప్రజాప్రతినిధులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండి జహంగీర్ మండిపడ్డారు. శుక్రవారం వలిగొండ వ్యవసాయ మార్కెట్‌ను సందర్శించిన ఆయన, కూలిపోయిన ప్రహరీ గోడ స్థితిని పరిశీలించి మార్కెట్ కార్యాలయం ఎదుట సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ -- గతంలో రోడ్డు నిర్మాణం కోసం గోడను కూల్చివేసినప్పుడు రైతుల ధాన్యం అకాల వర్షాల కారణంగా భీమలింగం కాల్వలో కొట్టుకుపోయి వందలాది బస్తాలు నష్టపోయాయని గుర్తుచేశారు. "అప్పట్లో జరిగిన నష్టానికి రైతులకు న్యాయం జరగలేదు... ఇప్పుడు మళ్లీ అదే పరిస్థితి వస్తే బాధ్యత ఎవరిది?" అని ఆయన ప్రశ్నించారు. సంవత్సరం గడిచినా గోడ నిర్మాణం చేపట్టకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని అన్నారు. ప్రస్తుతం రైతులు మళ్లీ మార్కెట్‌లో ధాన్యం పోస్తుండగా, అకాల వర్షాలు వస్తే మరలా భారీ నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని హెచ్చరించారు. వెంటనే స్పందించి ప్రహరీ గోడను నిర్మించాలని, లేకపోతే రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజు, మండల కార్యదర్శి సిర్పంగి స్వామి, జిల్లా కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య, మండల కార్యదర్శివర్గ సభ్యులు తుర్కపల్లి సురేందర్, కూర శ్రీనివాస్, మెరుగు వెంకటేశం, కందడి సత్తిరెడ్డి, మండల కమిటీ సభ్యులు కలుకూరి రామచందర్, కర్ణకంటి యాదయ్య, కవిడే సురేష్, దుబ్బ లింగం, బూడిద మనమ్మతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## తాండూర్ పట్టణ సిఐని మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించిన శ్రీ సీతారాంపేట్ హనుమాన్ దేవాలయ చైర్మన్ దొరశెట్టి భీమ లింగం

### 16వ వార్డు కౌన్సిలర్ నార శ్రీలత శ్రీకాంత్



నగరనిజం తాండూర్ ప్రతినిధి ఏప్రిల్ 10:వికారాబాద్ జిల్లా తాండూర్ పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన పరమేశ్వర్ ను శుక్రవారం రోజు శ్రీ సీతారాంపేట హనుమాన్ దేవాలయ చైర్మన్ దొరశెట్టి భీమలింగం,16వ వార్డు కౌన్సిలర్ నారా శ్రీలత శ్రీకాంత్ లు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నారా శ్రీలత శ్రీకాంత్, సీనియర్ నాయకులు నారా అశోక్, ఎం. నర్సిములు , రియాజ్, చంద్ర శేఖర్ తదితరులు ఉన్నారు.

# జాలిగం రాకేష్‌పై గద్దర్ గానం భావోద్వేగాలకు తెరలేపిన గీతం, వైరల్ సందేశం



కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 10 (నగర నిజం ప్రతినిధి): స్థానిక నాయకుడు జాలిగం రాకేష్ పై ప్రముఖ ప్రజాగాయకుడు గద్దర్ ఆలపించిన గీతం ప్రస్తుతంసామాజిక మాధ్యమాల్లో విశేషంగా వైరల్ అవుతోందిప్రజల సమస్యల పరిష్కారానికి అంకితభావంతో పనిచేస్తూ, కష్టకాలంలో అండగా నిలుస్తున్న నాయకుడిగా రాకేష్ వ్యక్తిత్వాన్ని ఈ పాటలో హృద్యంగా చిత్రీకరించారు. భావోద్వేగాలకు అద్దం పట్టిన పదాలుఫోటోలో ప్రదర్శితమైన సందేశం -- "అన్నా ఆపద అని గడప తట్టితే కన్నీళ్లను తుడిచినవో... కష్టకాలంలో కన్నీళ్లను తుడిచి బాధలు తీర్చే భరోసా నిచ్చినవో.." అనే పదాలు ప్రజల్లో లోతైన స్పందనను కలిగిస్తున్నాయి. ఈ భావోద్వేగ పూరిత పదాలు రాకేష్ ప్రజలతో ఉన్న అనుబంధాన్ని స్పష్టంగా చూపిస్తున్నాయని అభిమానులు పేర్కొంటున్నారు. ప్రజాసేవకు ప్రతీకగా రాకేష్ఈ గీతంలో సామాన్య ప్రజల సమస్యలను అర్థం చేసుకుని, వారికి సహాయం చేయడంలో ముందుండే నాయకుడిగా జాలిగం రాకేష్ను గద్దర్ గానం ద్వారా ప్రశంసించడం విశేషం. సమానత్వం, న్యాయం, సేవ వంటి విలువలను ప్రతిబింబించేలా పాట సాగుతుండటం గమనార్హం. సోషల్ మీడియాలో వైరల్ స్పందనఈ గీతం యువతలో ప్రత్యేక ఆకర్షణగా మారి, పలు సోషల్ మీడియా వేదికల్లో విస్తృతంగా పంచబడుతోంది. స్థానికంగా రాకేష్ చేసిన సేవలను గుర్తుచేసుకుంటూ ప్రజలు ఈ పాటను షేర్ చేస్తూ మద్దతు తెలుపుతున్నారు. నాయకుల, కార్యకర్తల అభిప్రాయాలుఈ సందర్భంగా కార్యకర్తలు మాట్లాడుతూ, ప్రజల కోసం నిరంతరం శ్రమిస్తున్న నాయకుడిని గద్దర్ వంటి గొప్ప ప్రజాగాయకుడు గీత రూపంలో ప్రశంసించడం గర్వకారణమని తెలిపారు. ఈ పాట ద్వారా జాలిగం రాకేష్ సేవలు మరింత విస్తృతంగా ప్రజలకు చేరుతున్నాయని పేర్కొన్నారు. ప్రజలతో అనుబంధానికి నిదర్శనంమొత్తంగా, గద్దర్ గానం చేసిన ఈ గీతం కేవలం ఒక పాటగానే కాకుండా, ప్రజా సేవకు అంకితమైన నాయకుడి పట్ల ప్రజల అభిమానాన్ని ప్రతిబింబించే భావోద్వేగ సందేశంగా నిలుస్తోంది.

## మహాత్మ జ్యోతిరావు పూలే సేవలకు గౌరవం -- మోదీరాందేవ్‌కు కీలక బాధ్యతలు""పూలే జయంతి ఉత్సవ కమిటీ కన్వినర్‌గా నియామకం - సామాజిక న్యాయానికి నూతన దిశ"

**"పూలే చూపిన మార్గమే సమాజానికి మార్గదర్శకం"**

**"బీసీ, బలహీన వర్గాల అభివృద్ధే మా లక్ష్యం"**

**"ఈ బాధ్యతను నిబద్ధతతో నిర్వర్తిస్తాను"**



వలిగొండ । ఏప్రిల్ 10( నగరనిజం)రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి ఉత్సవ కమిటీకి కీలక నియామకాలు చేపట్టింది. ఈ మేరకు విడుదల చేసిన జీఓ నం.174 ప్రకారం కమిటీ చైర్మన్‌గా మాజీ ఎంపీ వి.హెచ్ హనుమంతరావు, వైస్ చైర్మన్‌లతో పాటు కన్వినర్‌గా పల్లగొర్ల మోదీరాందేవ్ యాదవ్‌ను నియమించింది. ఈ సందర్భంగా మోదీరాందేవ్ మాట్లాడుతూ,"మహాత్మ పూలే ఆలోచనలతో సమాజంలో మార్పు తీసుకురావడం నా లక్ష్యం" అని పేర్కొన్నారు. అలాగే, "విద్యార్థుల హక్కుల కోసం చేసిన పోరాటానికి ఇది గుర్తింపు" అని అన్నారు. గత 16 సంవత్సరాలుగా విద్యార్థుల హక్కుల కోసం, తెలంగాణ ఉద్యమంలో అలుపెరగని పోరాటం చేసినందుకు తనకు ఈ బాధ్యతలు అప్పగించడం పట్ల ఆయన ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బీసీ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్యకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే బీసీ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, బీసీ సంఘం జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ర్యాగ అరుణ్, కమిటీ చైర్మన్ వి.హెచ్ హనుమంతరావు తదితరులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ నెల 11వ తేదీన హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో జరిగే ప్రధాన కార్యక్రమంతో పాటు జిల్లా కేంద్రాలు, మండలాలు, గ్రామాలలో పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొని మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# కాలుష్యం కాటుతో కాలాకల్ గ్రామం ప్లాస్టిక్ దహనంతో విషవాయువుల భయం!



మెదక్ బ్యూరో: నగర నిజం :మెదక్ జిల్లా మనోహరాబాద్ మండల్ కాలాకల్ గ్రామంలో కాలుష్యం తీవ్రంగా పెరుగుతోంది. గ్రామ శివారులోని ప్రసాద్ వెంచర్‌లో పార్క్‌కు కేటాయించిన స్థలంలో పెద్దఎత్తున ప్లాస్టిక్ కవర్లు, ఇండస్ట్రీ వ్యర్థాలను కాల్చడం వల్ల విషవాయువులు వ్యాపిస్తున్నాయి.ఈ కాలుష్యం ప్రభావంతో సమీపంలోని ఎల్లమ్మ దేవాలయం, మల్లన్న దేవాలయం, బంగారమ్మ దేవాలయం, అలాగే నివాస గృహాలు, అమోఘ హోటల్, వైన్స్ దుకాణాల వరకు దుష్ప్రభావం పడుతోంది. గ్రామస్తులు శ్వాసకోశ సమస్యలు, ఊపిరితిత్తుల వ్యాధులతో బాధపడుతున్నట్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, తరచూ తనిఖీలు జరిపితే ఇలాంటి ఘటనలు తగ్గుతాయని గ్రామస్తులు అంటున్నారు. కొంతమంది అధికారులు మామూళ్ల మత్తులో ఉన్నారని కూడా ఆరోపిస్తున్నారు.గ్రామ పరిసరాల్లో ప్రభుత్వ భూమిని గుర్తించి, ప్రత్యేక డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేసి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# ఆకస్మికంగా తనిఖీలు



మెదక్ బ్యూరో :నగర నిజం : 10 ఏప్రిల్ 2026.మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ చిన్న శంకరంపేట మండలం గవల్లపల్లి జంగరాయిపేట లో ఎరువుల దుకాణంను ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. రికార్డులను, స్టాక్ నిల్వలు, బిల్లు పుస్తకాలు, స్టాక్ ఇన్వాయిస్ లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆదరపు కలెక్టర్ . మాట్లాడుతూ స్టాక్ రిజిస్టర్లు ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలని దుకాణ యజమానులకు సూచించారు. అనుమతుల్లేని నాసిరకం ఎరువులు విత్తనాలు, పురుగుమందులను అమ్మితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అనంతరం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించి త్వరగా తినండి నిర్మించుకోవాలని సూచించారుఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల పట్ల ప్రజల్లో చైతన్యాన్ని పెంపొందించేందుకు వీలుగా. అరైవ్ అలైవ్ వీక్ నిర్వహణ

**రోడ్డు ప్రమాదాలను తగ్గించడమే లక్ష్యంగా**

**అరైవ్ అలైవ్ వీక్లో జిల్లా ప్రజలందరూ భాగస్వామ్యం కావాలి జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు.**



మెదక్ బ్యూరో : నగర నిజం: 10 ఏప్రిల్ 2026శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ హాలు నందుప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఈ నెల 13 నుండి 18వ తేదీ వరకు కొనసాగనున్న అరైవ్ -- అలైవ్ కార్యక్రమాలలో భాగంగా,అదనపు కలెక్టర్ నగేష్, సంబంధిత శాఖల అధికారులతో రోడ్డు సేఫ్టీ సమీక్ష సమావేశము నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లడుతూ రోడ్డు ప్రమాదాల పట్ల ప్రజల్లో చైతన్యాన్ని పెంపొందించేందుకు వీలుగా. అరైవ్ అలైవ్ వీక్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.అరైవ్ -- అలైవ్ కార్యక్రమాన్ని పూర్తి స్థాయిలో విజయవంతం చేయాల్సిన గురుతర బాధ్యత అధికారులపై ఎంతైనా ఉందని సూచించారు. వార్డు సభ్యులు, సర్పంచ్ లు, కౌన్సిలర్లు సహా స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులను, అన్ని వర్గాల వారిని భాగస్వాములు చేయాలని అన్నారు. 13వ తేదీన అన్ని గ్రామ పంచాయతీలలో సర్పంచ్ ల అధ్యక్షతన గ్రామ సభలు నిర్వహించాలని, గ్రామా కమిటి , రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేస్తామని ప్రజలతో ప్రతిజ్ఞ చేయించాలని సూచించారు. అదేవిధంగా రిటైర్డ్ టీచర్లు, డాక్టర్లు, అంగన్వాడీ, ఆశా వర్కర్లు, ప్రభుత్వ ఉద్యోగులు, యువజన సంఘాల ప్రతినిధులతో కూడిన రోడ్ సేఫ్టీ కమిటీని ఏర్పాటు చేసుకోవాలని, ఈ కమిటీలో కనీసం ముగ్గురు మహిళలకు ప్రాతినిధ్యం ఉండేలా చూడాలని అన్నారు. ఎక్కడైనా రోడ్ల పక్కన గుంతలు,పాడుబడిన బావులు ఉంటే పూడ్చివేయించాలని, ముళ్ళ పొదలు, పిచ్చి మొక్కలను తొలగించాలని సూచించారు. 14వ తేదీన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి కార్యక్రమాల సందర్భంగా రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ప్రతిజ్ఞ చేయించాలని తెలిపారు. 15వ తేదీన చిల్డ్రన్స్ రోడ్ సేఫ్టీ డేగా జరపాలని, 4 సంవత్సరాలు పైబడిన వయసు కలిగిన పిల్లలకు సైతం వాహనాలపై తీసుకెళ్ళే సమయంలో వారికి కూడా హెల్మెట్, సీట్ బెల్ట్ తప్పక ధరించాల్సిన ఆవశ్యకత గురించి తల్లిదండ్రులకు, కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించాలన్నారు. మైనర్ లు వాహనాలు నడపకూడదని, డ్రంకెన్ డ్రైవ్, ఓవర్ స్పీడ్ వంటి వాటి గురించి విస్తృత ప్రచారం నిర్వహిస్తూ, ప్రజల్లో అవగాహన పెంపొందించాలని అన్నారు. స్కూల్ బస్సులు ఫిట్ నెస్ కలిగి ఉండేలా చూడాలన్నారు. 16 తేదీన అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో ఉద్యోగులు విధిగా హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించేలా చర్యలు తీసుకోవాలని, తద్వారా వారు ప్రజలకు ఆదర్శంగా నిలిచేలా కృషి చేయాలన్నారు. అలాగే, వాహన డ్రైవర్లకు కంటి పరీక్షలు నిర్వహించాలని సూచించారు. కాగా, రోడ్డు ప్రమాదాలు జరిగిన సమయాలలో తక్షణమే స్పందించి ప్రథమ చికిత్స ఎలా చేయాలి, క్షతగాత్రులను సత్వరమే సమీప ఆసుపత్రికి తరలించడం వంటి వాటి పై అవగాహన కల్పించాలన్నారు.ప్రమాదాల నివారణకు కృషి చేసిన వారిని గుర్తించి సన్మానించాలని సూచించారు. 18వ తేదీన ట్రాఫిక్ నిబంధనలు ఉల్లఘించే వారిని గుర్తిస్తూ, వారికి కౌన్సిలింగ్ చేయాలని సూచించారు. ఈ నెల 16న మండల స్థాయిలో నిర్వహించే ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక సభల్లోనూ రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ, ప్రధాన కూడళ్ళలో మానవహారాలు జరపాలని సూచించారు. అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ జిల్లాలో అరైవ్ అలైవ్ కార్యక్రమాలు పూర్తి స్థాయిలో విజయవంతం అయ్యేలా అంకితభావంతో కృషి చేయాలని అన్నారు. జిల్లా ఎస్ పి డి. వి శ్రీనివాసరావు మాట్లాడుతూ జిల్లా లో బ్లాక్ స్పార్ట్స్ గుర్తించి, సైన్ బోర్డ్స్, ఏర్పాటు పై పి పి టి ద్వారా వివరించారు. అలైవ్ అరైవ్ కార్యక్రమం నిర్వహిస్తూ ప్రతి ఒక్కరికి రోడ్డు సేఫ్టీ పై అవగాహనా కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ప్రతి సంవత్సరం రోడ్డు ప్రమాదాల వల్ల అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారని, గ్రామీణ ప్రాంతాల్లో కూడా ట్రాఫిక్ నియమాలు, రోడ్డు భద్రతపై విస్తృత అవగాహన కల్పించడం అత్యవసరమని ఎస్పీ పేర్కొన్నారు. గ్రామ స్థాయిలో ప్రజలుప్రజాపాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా చేపడుతున్న ఈ కార్యక్రమంలో ఎక్కువగా పాల్గొని విజయవంతం చేయాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో పోలీస్ ,రెవిన్యూ, ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్, రవాణా అన్ని శాఖల జిల్లా అధికారులు పోలీసు యంత్రాంగం తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టిసన్ కార్మికులకు ఏ.పీ.ఎస్.ఈ.బి సర్వీస్ రూల్స్ అమలు చేయాలి

**తెలంగాణ విద్యుత్ ఆర్టిసన్ ఎంప్లాయిస్ జాయింట్ ఆక్షన్ కమిటీ డిమాండ్**



మెదక్ బ్యూరో :నగర నిజం: తూప్రాన్.మెదక్ జిల్లా తూప్రాన్ లో విద్యుత్ డివిజినల్ కార్యాలయంలో విద్యుత్ శాఖ ఆర్టిసన్ కార్మికులు టెంట్ వేసుకొని ధర్నా నిర్వహిస్తూ నిరవధిక సమ్మెకు దిగారు. తెలంగాణ విద్యుత్ ఆర్టిసన్ ఎంప్లాయిస్ జాయింట్ ఆక్షన్ కమిటీ అద్వర్యంలో తమను ఆర్టిసన్ కార్మికుల నుండి ఏ. పి.ఎస్.ఈ. బి లో సర్వీస్ రూల్స్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఆర్టిసన్ కార్మికులు మాట్లాడుతూ ఆర్టిసన్ ఉద్యోగుల నుండి పర్మినెంట్ చేయాలని, ఉద్యోగ భద్రతా కల్పించి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తూప్రాన్ విద్యుత్ డివిజనల్ కార్యాలయంలో మెదక్ జిల్లా జేఏసీ పిలుపు మేరకు ధర్నా సమ్మెబాట చేపట్టారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం తమను పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రభుత్వం తమ సమస్యలపై స్పందించకపోతే ఉద్యమాన్ని మరింత ఉదృతం చేస్తామని ఈ సందర్భంగా డిమాండ్ చేస్తూ హెచ్చరించారు.

# ఘనంగా సీనియర్ జర్నలిస్టులు శ్రీకాంత్ రెడ్డి, మనోహర్ జన్మదిన వేడుకలు

**శ్రీకాంత్ రెడ్డి, మనోహర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన టీయూడబ్ల్యూజే యూనియన్ నేతలు, జిల్లా జర్నలిస్టులు**





రాజేంద్రనగర్, ఏప్రిల్ 10(నగరనిజం ప్రతినిధి):రంగారెడ్డి జిల్లాకు చెందిన సీనియర్ జర్నలిస్టులు కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి, బొడ్డు మనోహర్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. సీనియర్ జర్నలిస్టులు కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి, మనోహర్ జన్మదిన వేడుకల సందర్భంగా పలువురు టీయూడబ్ల్యూజే రాష్ట్ర మరియు జిల్లా నేతలతో పాటు జిల్లాకు చెందిన పలువురు సీనియర్ జర్నలిస్టులు అభినందనలు తెలిపారు. రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం లోని పెద్దమంగళారం గ్రామానికి చెందిన కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి ప్రస్తుతం టీయూ డబ్ల్యూజే (ఐజేయు) రాష్ట్ర కార్యదర్శిగా కొనసాగుతున్నారు. గతంలో రంగారెడ్డి జిల్లా యూనియన్ అధ్యక్షుడిగా పనిచేసిన శ్రీకాంత్ రెడ్డి... ప్రస్తుతం రాష్ట్ర కమిటీ లో కార్యదర్శిగా కొనసాగుతున్నారు. ఈ నేపథ్యంలో శు క్రవారం నాడు కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. మరోవైపు రంగారెడ్డి జిల్లాలోని శంషాబాద్ కు చెందిన మరో సీనియర్ జర్నలిస్ట్, టీయూడబ్ల్యూజే యూనియన్ సభ్యుడు బొడ్డు మనోహర్ జన్మదిన వేడుకలు సైతం శుక్రవారం నాడు ఘనంగా జరిగాయి. ఈ నేపథ్యంలో యూనియన్ జాతీయ నేతలు కే శ్రీనివాస్ రెడ్డి, దేవులపల్లి అమర్, వై నరేందర్ రెడ్డి, కే సత్యనారాయణ, ప్రస్తుత యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ, మరో రాష్ట్ర నేత పేపర్ శ్రీను కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి, బొడ్డు మనోహర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.అదేవిధంగాటీయూడబ్ల్యూజే (ఐజేయు) రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ సలీం పాషా, కార్యదర్శి సత్యనారాయణ, ఎలక్ట్రానిక్ మీడియా రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు శ్రీశైలం ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి మంచర్ల శ్రీనివాస్, జిల్లా సీనియర్ జర్నలిస్టులు మ్యాడమ్ మధుసూదన్, ఏ. భీమయ్య,దామోదర్ రెడ్డి, వర్కల రాజు, మహమ్మద్ మహమూద్ అలీ, సూర్యనారాయణ, నాగేష్, వర్కల చందు, ప్రేమ్,ప్రభాకర్, బాలసుబ్రమణ్యం, మహా న్యూస్ శ్రీకాంత్, పెండ్లిమడుగు శ్రీకాంత్ గౌడ్, సంజయ్, మంచర్ల నర్సింగ్ రావు, మన్నే మధు కిరణ్ తదితర జర్నలిస్టులు కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి తోపాటు బొడ్డు మనోహర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# కాంగ్రెస్ నేతల ఆధ్వర్యంలో ఘనంగా జర్నలిస్ట్ మనోహర్ జన్మదిన వేడుకలు

**కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నేతల బృందం**

**ఎంఎంఆర్ గార్డెన్ లో జరిగిన మనోహర్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ సీనియర్ నేతలు జెల్లపల్లి నరేందర్, సంజయ్ యాదవ్, నజీరుద్దీన్ బాయ్, గుంటి ప్రవీణ్**







రాజేంద్రనగర్, ఏప్రిల్ 10(నగరనిజం ప్రతినిధి):రంగారెడ్డి జిల్లాలోని శంషాబాద్ కు చెందిన సీనియర్ జర్నలిస్ట్ బొడ్డు మనోహర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు స్థానిక కాంగ్రెస్ నేతలు. శు క్రవారం నాడు శంషాబాద్ లోని ఎంఎంఆర్ గార్డెన్ వేదికగా నిర్వహించిన మనోహర్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న పలువురు రాష్ట్ర జిల్లా స్థాయి కాంగ్రెస్ నేతల బృందం.... మనోహర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. సీనియర్ జర్నలిస్ట్ బొడ్డు మనోహర్ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని శుక్రవారం రాత్రి శంషాబాద్ లోని ఎంఎంఆర్ గార్డెన్ లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత మహమ్మద్ నజీరుద్దీన్ బాయ్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో రాష్ట్ర కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు జెల్లపల్లి నరేందర్, సీనియర్ జర్నలిస్ట్, రంగారెడ్డి జిల్లా టీయూడబ్ల్యూజే ఎలక్ట్రానిక్ మీడియా ప్రధాన కార్యదర్శి మంచర్ల శ్రీనివాస్, శంషాబాద్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సంజయ్ యాదవ్, వాటి సీనియర్ నేతలు గుంటి ప్రవీణ్ అలియాస్ మిట్టు, జిపి పాల్సన్, మన్నె సంతోష్ తదితర నేతలు పాల్గొన్నారు. ఈ మేరకు జర్నలిస్ట్ బొడ్డు మనోహర్ చేత కేక్ కట్ చేయించిన కాంగ్రెస్ నేతల బృందం.... ఆయనకు శాలువా కప్పి,పుష్పగుచ్ఛం అందించి ఘనంగా సన్మానించారు.దేవుడి ఆశీస్సులతో మనోహర్ చల్లగా ఉండాలని నేతలు ఆకాంక్షించారు.

**మరోవైపు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బుక్క వేణుగోపాల్,**

శంషాబాద్ మున్సిపల్ మాజీ సుష్మా మహేందర్ రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్, కాంగ్రెస్ సీనియర్ నేతలు ఆర్ గణేష్ గుప్తా, దూడల వెంకటేష్ గౌడ్, కొడిగంటి చంద్రారెడ్డి, శంషాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గడ్డం శేఖర్ యాదవ్, రాచమల్ల సురేష్,బీజేపీ సీనియర్ నేత కొండా పరమేష్ గౌడ్, బీఆర్ఎస్ సీనియర్ నేతలు కోనమొల్ల శ్రీనివాస్, మంచర్ల మోహన్ రావు, బుచ్చిరెడ్డి, కొలను ప్రదీప్ రెడ్డి,రాచమల్ల జయసింహ, కూచిరెడ్డి శంకర్ రెడ్డి, జగ్జీవన్ రెడ్డి (బిజెపి సీనియర్ నేత), కూచిరెడ్డి చక్రధర్ రెడ్డి, గౌరీ శంకర్, శంకరప్ప (బిజెపి సీనియర్ నేత),చిలకమర్రి పరంధాములు, రాచమల్ల రమేష్, చిన్నగండు రాజేందర్ తదితర నేతలు సైతం జర్నలిస్ట్ మనోహర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా తనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన జిల్లా జర్నలిస్టులతో పాటు వివిధ పార్టీల నేతలకు మనోహర్ కృతజ్ఞతలు చెప్పారు.

# భవన నిర్మాణ కార్మికులకు బీఓసీ కార్డుల పంపిణీ మధుయాష్కి గౌడ్



ఎల్బీనగర్, ఏప్రిల్ 10 (నగర నిజం): రాజీవ్ గాంధీ బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ (ఐఎన్‌టీయూసీ అనుబంధం) ఆధ్వర్యంలో భవన నిర్మాణ కార్మికులకు బీఓసీ (బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్) కార్డులను టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ పంపిణీ చేశారు. గురువారం హయత్ నగర్‌లోని క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో 50 మంది కార్మికులకు ఈ కార్డులను అందజేశారు. ఇప్పటివరకు నియోజకవర్గంలో సుమారు 350 మంది కార్మికులకు ఐఎన్‌టీయూసీ ద్వారా బీఓసీ కార్డులు అందజేయడం జరిగినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా మధుయాష్కి గౌడ్ మాట్లాడుతూ, యూపీఏ ప్రభుత్వ హయాంలో 2011లో ప్రధాని మన్మోహన్ సింగ్, సోనియా గాంధీ ఆధ్వర్యంలో అసంఘటిత కార్మికుల సామాజిక భద్రత కోసం చట్టం తీసుకురావడం జరిగిందన్నారు. ఈ చట్టం ద్వారా తెలంగాణ రాష్ట్రంలోనే 17 లక్షల మంది కార్మికులు బీఓసీ కార్డులు పొందుతూ జీవన భద్రత పొందుతున్నారని తెలిపారు. అదేవిధంగా ఎక్స్గ్రేషియా మొత్తాన్ని గతంలో రూ.2 లక్షల నుండి రూ.6 లక్షలకు, ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రూ.10 లక్షలకు పెంచడం హర్షించదగ్గ విషయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎరగాని నాగన్న గౌడ్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు రామకృష్ణారెడ్డి, డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు రవీందర్ గౌడ్, యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్, ప్రధాన కార్యదర్శి డి. వెంకటేష్, కిన్నెరలాలు, ఇరుగు యాదయ్య, ఆకారపు రాము, ప్రభాకర్, లక్ష్మయ్య, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

Edited & printed and owner,publisher Yela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed Y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor Yela purushotham.(H.O) : plot no:31,H-No 1-13,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.(PRGI) .PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# న్యూ మారుతినగర్‌లో రోడ్లు, డ్రైనేజ్ పనులకు సానుకూల స్పందన - మధుయాష్కి గౌడ్







ఎల్బీనగర్, ఏప్రిల్ 10 (నగర నిజం): చైతన్యపురి డివిజన్ పరిధిలోని న్యూ మారుతినగర్ ప్రాంతంలో రోడ్లు మరియు డ్రైనేజ్ సమస్యల పరిష్కారం కోసం స్థానికులు చేసిన వినతికి టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ సానుకూలంగా స్పందించారు. ఈ మేరకు స్థానిక నాయకుడు శరత్ చంద్ర బొగ్గరపు మధుయాష్కి గౌడ్‌ను కలిసి ప్రాంతంలోని సమస్యలను వివరించారు. ముఖ్యంగా రోడ్ల దుస్థితి, డ్రైనేజ్ వ్యవస్థ సక్రమంగా లేకపోవడం వల్ల ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. దీనిపై స్పందించిన మధుయాష్కి గౌడ్ సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. సంబంధిత అధికారులతో మాట్లాడి అభివృద్ధి పనులను ప్రారంభించేందుకు కృషి చేస్తానని తెలిపారు. స్థానిక సమస్యలపై త్వరిత స్పందన వ్యక్తం చేసినందుకు ప్రాంత ప్రజలు మధుయాష్కి గౌడ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## నూతన తహసీల్దార్ కు శుభాకాంక్షలుతెలిపిన తుంగతుర్తి రవి,అమర్ సింగ్

**మేడిపల్లి,ఏప్రిల్10(నగరనిజం)మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మేడిపల్లి మండల నూతన తహసీల్దార్‌గా బదిలీపై వచ్చిన ఎం. వెంకట నర్సింహా రెడ్డిని శుక్రవారంనాడు మండల రెవెన్యూ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు**



**మర్యాదపూర్వకంగా కలవటం జరిగింది.?ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పీర్జాదిగూడ అధ్యక్షులు,ఆర్.వి ఫౌండేషన్ చైర్మన్ తుంగతుర్తి రవి, మాజీ మేయర్ అమర్ సింగ్ నూతన తహసీల్దార్‌నుశాలువాతోసత్కరించి,వారికి శు భాకాంక్షలు తెలియజేసారు.ఈ సందర్భంగావారు మాట్లాడుతూ...మండలపరిధిలోనిప్రజలసమస్యలపరిష్కారంలోతహసీల్దార్ చొరవ చూపాలనివారుకోరారు.ఈకార్యక్రమంలోమేడిపల్లి యూత్ కాంగ్రెస్అధ్యక్షుడు చిలుముల అజయ్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ అనంత రెడ్డి,కాంగ్రెస్ నాయకులుబుచ్చియాదవ్,బండారురవీందర్,ఈశ్వర్ రెడ్డి,పెంటయ్య మాజీ కో ఆప్షన్ సభ్యులుఇర్ఫాన్ పార్టీ సీనియర్ నాయకులుమోహన్ కుమార్, మణిరాం నాయక్,తవిటి ప్రశాంత్,ఖాజా, తిరుపతి రెడ్డి, శివ, ఉదయ్ రాజ్ గౌడ్,బద్దం సాయి, వీరయ్య,పాల్గొనిశుభాకాంక్షలనుతెలియజేశారు.**

# పక్షపాత ధోరణితో వ్యవహరిస్తున్న అధికార పార్టీ నాయకులు

**ప్రోటోకాల్ పాటించకుండా సంక్షేమ పథకాలు పథకాల అమలు**

**ప్రతిపక్ష పార్టీ కౌన్సిలర్ల పట్ల వివక్ష**

**రంజాన్ తోఫా, డబుల్ బెడ్‌రూంలలో అక్రమాలపై ఫిర్యాదు**

**న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలి**

**జిల్లా కలెక్టర్‌కు బీఆర్ఎస్ కౌన్సిలర్ల వినతి**



నగర నిజంతాండూరు ప్రతినిధి ఏప్రిల్ 10:వికారాబాద్ జిల్లా తాండూరు మున్సిపల్‌లో అధికార పార్టీ ఏకపక్షధోరణితో పాలన చేస్తోందని ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు విమర్శించారు.శుక్రవారం వికారాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో బీఆర్ఎస్ పార్టీ మున్సిపల్ మాజీ వైస్ చైర్ పర్సన్, ఫ్లోర్ లీడర్ దీపా నర్సింలు పేరుతో ఆ పార్టీ కౌన్సిలర్లు ఫిర్యాదు చేశారు. తాండూరు మున్సిపల్‌లో ఏకపక్షంగా వ్యవహరించిన పలు పరిణామాలను వినతిపత్రంలో వివరించారు. రంజాన్ పండగ సమయంలో ప్రభుత్వం పంపిణీ చేసిన తోఫాను బీఆర్ఎస్ పార్టీ నుంచి గెలిచిన కౌన్సిలర్లతో కాకుండా కాంగ్రెస్ పార్టీ నుంచి ఓడిపోయిన అభ్యర్థులతో పంపిణీ చేయించారని తెలిపారు.తాజాగా పేదలకు పంపిణీ చేయాల్సిన డబుల్ బెడ్ రూంల విషయంలో కూడా కాంగ్రెస్ పార్టీ నుంచి ఓడిపోయిన అభ్యర్థుల నుంచి విచారణ చేయించి.. వారు సూచించిన వారికే ఇళ్లను కేటాయించేలా యత్నిస్తున్నారని ఆరోపించారు. ప్రజల నుంచి గెలుపొందిన బీఆర్ఎస్ కౌన్సిలర్ల పట్ల ప్రజా పాలన చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా స్వామ్య విరుద్ద పాలనకు పాల్పడుతుందని మండిపడ్డారు. మున్సిపల్‌లో ఏ కార్యక్రమం చేపట్టిన ప్రోటోకాల్ పాటించడం లేదని అధికారుల దృష్టికి తెచ్చారు. రంజాన్ తోఫా విషయంలో విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని కోరారు.అదేవిధంగా డబుల్ బెడ్ రూం విషయంలో పారదర్శకత పాటించేలా చూడాలని డిమాండ్ చేశారు. మున్సిపల్‌లో జరిగే కార్యక్రమాల్లో ప్రోటోకాల్ పాటించేలా చూసి బీఆర్ఎస్ కౌన్సిలర్లకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని వినతిపత్రంలో విజ్ఞప్తి చేశారు. అధికార పార్టీ చేపట్టిన పథకాలలో అక్రమాలపై తగిన ఆధారాలు అందించేందుకు సిద్దంగా ఉన్నామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ కౌన్సిలర్లు ఈర్షాద్, జావిద్, సురేష్ నాయక్, యోగానంద్, పార్టీ నాయకులు రుద్రుపాటిల్, సంతోష్ గౌడ్, ఎజాజ్, అనంత్ రెడ్డి, సంతోష్ తదితరులు ఉన్నారు.



# ఆర్కే పురం హనుమాన్ టెంపుల్ సమీపంలో ఘనంగా లమిక ఫ్యాషన్ స్టోర్ ప్రారంభోత్సవం





ఆర్కే పురం/నగర నిజం : ఆర్కే పురం హనుమాన్ టెంపుల్ సమీపంలో ప్రొప్రైటర్ హన్విత నేతృత్వంలో నూతనంగా ఏర్పాటు చేసిన లమిక ఫ్యాషన్ స్టోర్ శుక్రవారం నాడు ఘనంగా ప్రారంభోత్సవం జరిగింది. ఈ సందర్భంగా ప్రొప్రైటర్ హన్విత మాట్లాడుతూ మా వద్ద లేడీస్ కు సంబంధించిన అన్ని రకాలైన బ్రాండెడ్ డైలీ వేర్, కుర్తీస్, కార్ట్ సెట్స్, టుపీ సెట్, త్రీ పీసేట్, ఫ్యాన్సీ వేర్, నైట్ సూట్స్, నైటీస్ మంచి క్వాలిటీతో అందుబాటు ధరల్లో లభిస్తాయని అన్నారు. ఆఫ్లైన్ అండ్ ఆన్లైన్లో కూడా లభిస్తాయని తెలిపారు. ఆన్లైన్లో లమిక ఫ్యాషన్ స్టోర్ పేజ్ లాగిన్ అయ్యి ఆన్లైన్లో మీకు నచ్చిన ఐటమ్ ను కొనుగోలు చేసుకోవచ్చని తెలిపారు. ఇది తమ రెండో బ్రాంచ్ అని, ఇలాగే కష్టమర్ల ఆశీర్వాదాలతో ఇంకా మరిన్ని బ్రాంచులు నెలకొల్పుతామని పేర్కొన్నారు. 365 రోజులు మావద్ద ఆకర్షనీయమైన ఆఫర్లు ఉంటాయని అన్నారు. కావున ఒక్కసారి ఇక్కడికి విచ్చేసి మీకు నచ్చిన దుస్తువులను కొనుగోలు చేయాల్సిందిగా కోరారు. మరిన్ని వివరాల కొరకు 7337579812 నెంబర్ కు సంప్రదించాల్సిందిగా సూచించారు.

